# 4

# ఒక కుటుంబాన్ని రక్షించిన వ్యక్తి

## (2 రాజులు 4:1-7)

ఇంతకు ముందున్న పాఠంలో, ఎలీషా మూడు సేనలను నాటకీయ విధానంతో, ఒక బాహాటమైన అద్భుతం చేయడంద్వారా రక్షించినాడు. ప్రస్తుతం ఈ అభ్యాసంతో అతడు ఒక అంతరంగిక అద్భుతం చేయడం ద్వారా ఒక కుంటుంబాన్ని ఎలా కాపాడినాడో మనం చూస్తాం. యిక్కడ ఒక అంతర్జాతీయ అభిప్రాయ వేదికనుండి నాటక రంగం ఒక అంతరంగిక ఏకైక కుటుంబానికి మార్పుచెందడం జరిగింది. అలాంటప్పుడు మొదట చేసిన అద్భుతం యిప్పుడు చేసిన అద్భుతం అంత ముఖ్యమైనది కాదు అని కొట్టిపారేద్దామా? కాదు అలా చేయడానికి వీల్లేదు సుమా! ఒక కుటుంబం ఎలా నిర్వహించబడుతుందో అదే విధంగా ఆ దేశం కూడ మనుగడసాగిస్తుందన్న నుడికలదు. ఏదైతే కుటుంబాన్ని బలపరుస్తుందో అది ఆ దేశాన్ని బలపరుస్తుంది, ఏది దేశాన్ని బలపరుస్తుందో అదే ప్రపంచాన్నంతా బలపరుస్తుందని సత్యం వెల్లడవుతుంది.

ఒక కుటుంబాన్ని ఆదుకోవడంలో తన గత నాయకుని అడుగుజాడల్లో నడుస్తున్నాడు (1 రాజులు 17:8–24). దేవుని కుటుంబం అంటే ఎంతో శ్రద్ధవుంది – అదేవిధముగా మనం కూడ అలాంటి శ్రద్ధనే కనబరచాలి, కలిగివుండాలి. ఈ పాఠం ముగిసేలోగా, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఈ రోజున ఎలా చేయూతనివ్వాలో అన్న విషయాన్ని మనం చర్చించుకోబోతున్నాము.

### ఒక నిరీక్షణలేని కుటుంబం – ఆ తరువాత (4:1–7)

**గుండె పగిలిన స్థితి**

ఈ కథ ప్రారంభమవడంతో, ఎలీషా తిరిగి ఇశ్రాయేలుకు వచ్చియున్నాడు. అతడు ఉన్న పట్టణం అది బేతేలు గాని, యెరికో లేక గిల్గాలు అయుండవచ్చు అక్కడ ప్రవక్తల పాఠశాలలున్నాయి (2 రాజులు 2:3, 5; 4:38). అతడు అక్కడున్నప్పుడు, "ప్రవక్తల శిష్యుల్లో ఒకని భార్య" (2 రాజులు 4:1ఎ) అతని వద్దకు వచ్చింది. ఆమెను గురించిన వివరణ చూచినట్టయితే (ప్రవక్త శిష్యులలో ఒకడు) అనగా తర్ఫీదు పొందుచున్నవాడు. కొంత పెద్దవాడు, అంటే "కాలేజి వయసు దాటినవాడు" (ఇదే అమెరికాలో 18నుండి 22 సంవత్సరాల ప్రాయం) అని అంటాం. యిక్కడ యింకో విషయం కూడ వ్యక్తమవుతుంది. ఈ విద్యార్థులు బ్రహ్మచారులు కాదని, కొంతమంది అభిప్రాయమేమంటే వివాహం చేసుకోనిస్థితి వివాహం చేసుకున్న స్థితికంటె గొప్పది అని. కాని బైబిలు ఏమి చెబుతుందంటే "వివాహము అన్ని విషయములలో ఘనమైనది" (హెబ్రీయులకు 13:4ఎ).

చెప్పుకోడానికి ఆమెదొక విషాదకరమైన జీవితం. ఆమె ముఖం మీద కన్నీటి చారలు ఆమె తన భగ్న జీవితం గురించి మాట్లాడుతుంటే ఆమెగొంతు బొంగురుబోయింది,

పెదాలువణికాయి, "నీ దాసుడైన నా పెనిమిటి చనిపోయెను; అతడు యెహోవాయందు భక్తిగలవాడై యుండెనని నీకు తెలిసేయున్నది; ఇప్పుడు అప్పులవాడు నా యిద్దరు కుమారులు తనకు దాసులుగా ఉండుటకై వారిని పట్టుకొని పోవుటకు వచ్చియున్నాడని ఎలీషాకు మొఱ్ఱ పెట్టెను" (2 రాజులు 4:1బి). ఆమె తన భర్త ఎలీషా యొక్క సేవకుడు అంటుంది. తర్వాత ఆమె తాను ఎలీషాకు "దాసురాలను" అంటూ స్పష్టం చేసుకుంటుంది (2 వచనం). అంటే ఆమె భర్తగారేకాదు తాను కూడ ప్రవక్త మాటవినడానికి, శిరసావహించడానికి ఎల్లప్పుడు సంసిద్ధులమేనన్నట్టు స్పష్టంచేసింది.

తర్వాత తన భర్త "దేవునికి భయపడిన వ్యక్తి" అని చెప్పింది: అతనికి దేవుని వాక్యం పట్ల అపారమైన భక్తి శ్రద్ధలున్నాయి. కొన్ని ప్రేరేపితం కాని యూదుల ఆచార వ్యవహారాలు, యితడు ఆ రోజుల్లో వందమంది ప్రవక్తలను ఆయా గుహల్లో దాచిపెట్టి పోషించినవాడైన ఓబద్యా అని చెబుతున్నాయి (1 రాజులు 18:3, 4).[1] అహాబు యింటిపై యజమానుడు ప్రవక్తలకు తర్ఫీదునిచ్చే వ్యక్తి అని అనడం అంత సబబుగా లేదు. సరే ఆ స్త్రీ యొక్క భర్తగారు ఒక *మర్యాద* మనిషి అని చెప్పుకుందాం. మరి మంచివారికి విషాద పరిస్థితులు ఎదురౌతాయా? ఔను తప్పక ఎదురౌతాయి. ఎవరైతే పూర్తి సమర్పణతో దేవుని సేవచేయాలని భావిస్తారో వారికి ఎదురౌతాయా? ఔను తప్పక ఎదురౌతాయి.

దైవ భక్తిగల స్త్రీ భర్త చనిపోయాడు - అందుకు ఆమె హృదయం పగిలిపోయింది. వాస్తవానికి తనభర్త తనతో జీవితాంతం ఉంటాడని భావించింది. కానీ అతని మరణమువలన ఆమె ఒంటరి అయ్యింది, రాత్రులందు తన పడకలో తన భర్తలేని లోటు ఆమె అనుభవిస్తుంది, అంతటితో ఆమె విషాదం అంతము కాలేదు. ఆమె భర్త యిద్దరు చిన్న కుమారులను ఆమెకు విడిచిపెట్టి వెళ్ళిపోయినాడు (2 రాజులు 4:1, 5). పూర్వకాలం తనకు ఆహారము అందించలేని భర్త తరువాత యిద్దరి కుమారులపై ఆధారపడిన ఒక విధవరాలు అంతకంటే విషాదకరమైన సంగతి ఏదీ లేదు, మనలో కొంతమందిమి "ఒంటరిగా" ఒక (తల్లిగా ఒక తండ్రిగా) జీవితం గడపడం ఎంత దుర్భరమైన విషయం గ్రహించే ఉంటారు. ఈ సవాలును నూరుతో హెచ్చించినట్టయితే ఆ స్త్రీ పడిన పాట్లు ఎలీషా దినాల్లో ఎంత భయంకరంగా ఉండెనో మీరు యిట్టే గ్రహిస్తారు.

విషాదం వికటించింది: ఆమె భర్త ఆమెకి ఒక పైసామిగిలించకుండ పోవడమే కాక ఆమెను గొంతులోతు అప్పుల్లో ముంచేసి వెళ్ళాడు. అది అలా ఎందుకు సంభవించిందో మనకి తెలియదు. బహుశ ఆ వ్యక్తి కొంత తప్పుడు వ్యక్తి అయి ఉంటాడు, ఎంతో వివేకవంతులైన వరాలమూట అని పేరుగాంచిన దేవుని సేవకులు సైతం ఆర్థిక పరంగా సరైన నిర్ణయాలు తీసికోలేక విఫలులై పోతున్నారు, బహుశ ఆమె భర్త ఎంతో దాతృత్వంగల వ్యక్తి అయి ఉండవచ్చు. ఆచారపరంగా చూస్తే ఆమె భర్త ఓబద్యా అని తెలుస్తుంది, జోసిఫస్ అనే చరిత్రకారుడు యితడు ఈ ప్రవక్తలను పోషించడానికి[2] అప్పులు చేసేవాడని వ్రాసాడు - యితడు హఠాత్తుగా మరణించినప్పుడు అతని భార్యచేతిలో చిల్లి గవ్వకూడ లేదు. అలాంటప్పుడు ఆమె అప్పులు ఎలా తీర్చగలదు.[3]

బహుశ, ఆమె భర్త ఈ విషయాల్లో ఎలాంటి పొరపాటు చేయలేదని చెప్పాలి, దేవుని సేవకులను తూలనాడుచున్న ఆ దేశములో యితను ఒక సేవకుడే. అతనికి వచ్చే రాబడికూడ బహు తక్కువే. బహుశ, అతన్ని పనికిపెట్టుకున్న అధికారి అతనికి సరిగా

వేతనాలు యివ్వకపోయి ఉండవచ్చు, మరియు అతడు ఎవరికైతే అప్పులు యిచ్చాడో వారు సరిగా చెల్లింపకపోయి ఉండవచ్చు. బహుశా, తన కుటుంబాన్ని పోషించడానికి అతడు చేసిన అప్పులు సులభంగా తీర్చుకోగలను అనే అతడు భావించవచ్చు – కానీ, జీవితం క్షణ భంగురము, అతని మరణంతో అతని మంచి భావాలు కూడ రూపుమాసిపోయాయి.

ఒక దాని తరువాత మరో విషాద ఛాయలు అల్లుకు పోయాయి. అంతకంటే ముఖ్యంగా అప్పుల వాళ్ళు ఆమె యింటి మీద వచ్చి పడడం ప్రారంభమైనది, ఆమె యిద్దరి కుమారులను తీసికొనిపోతామని బెదిరిస్తున్నారు, ఈ రోజున మనం మంచి పేరున్న అప్పులిచ్చే సంస్థనుండి అప్పులు తీసికొన్నట్టయితే యిచ్చిన మాట ప్రకారం గడువు లోపల చెల్లించడం మన విధి, అది ఒక ఆస్తిపాస్తులను యివ్వడం ద్వారా కానీ, లేదా ఇల్లు లేక కారులాంటివి అప్పగించడం ద్వారాను జరుగుతూ ఉంటుంది. ఒక వేళ మనం అప్పులు చల్లించలేని పక్షములో దానికి సరిపడా ఏది ఉంటే అది తీసికొనిపోవడం జరుగుతుంది, ఎలీషా రోజుల్లో అప్పులకు ప్రతిగా వ్యక్తులనే బానిసలుగా ఎత్తుకొనిపోయేవారు. వెట్టి చాకిరి చేయించేవారు, అప్పు తీర్చనట్టయితే వ్యక్తులకు, కుటుంబాలకు అంత హాని సంభవించేది (మత్తయి 18:25 చూడు). మోషే ధర్మశాస్త్రము ప్రకారం యిది జరిగేది, ఒకవేళ ఈ బానిసత్వ పరిధిని తగ్గించాలని ప్రయత్నాలు జరిగాయి కానీ అంతా వృథా (నిర్గమకాండము 21:1, 2; లేవీయకాండము 25:39–41; ద్వితీయోపదేశకాండము 15:1–11 చూడు). (మనము మోషే ధర్మశాస్త్ర యుగములో లేమని సంతోషంగా లేదా?) యిక్కడ అప్పులు చేసిన వ్యక్తిని ఎత్తుకొనిపోవడానికి అవకాశము లేనందున అతని పిల్లలను పట్టుకొని బంధీలుగా చేసి వారి భాకీలు ఖరారు చేసికోవడం వారికి అలవాటు.

ఈ అప్పు యిచ్చినవాడు ఎవరో మనకు చెప్పబడలేదు. కొందరు అంటారు అతడు అహాబు కుమారుడైన యోరాము అయి ఉండవచ్చు అని అంటారు.[4] అతడు ఎవరైనా సరే, అతనికి తన ఉత్తర రాజ్యప్రజానీకంలో నీతిమంతులైన వారు బాధపడుతుంటే వారిమీద కనీసం జాలి చూపటానికైనా అతనికి మనస్సు లేదు, అతనికి ప్రేమ హృదయంలేదు, దయా, కనికరం, కటాక్షం బొత్తిగా లేవు. యిక్కడ ఈ స్త్రీకి మిగిలిందల్లా ఆమె యిద్దరి కుమారులే. వారిని నమ్ముకొని ఆమె బ్రతుకుతుంది, పాపం ఆమె ఏమనుకుంటుందంటే, “ఈ తన కుమారులు పెద్దవారయ్యే వరకు ఏదో ఒక విధంగా బ్రతకవచ్చు అని అనుకుంటే, వారు పెద్దైనాక ఏదో ఒక ఉద్యోగం సంపాదించుకొని బ్రతుకగలము అని భావించింది.” అప్పులవానికి యివి ఏమి పట్టలేదు. యిప్పటికే వాడు ఆమె యిల్లు సోదాచేసి ఆమె భర్త మిగిల్చి ఉంచిన ఆ చిల్లా చితుకు జమచేసుకొని ఉన్నాడు (2 రాజులు 4:2 చూడు). యిక పిల్లలను ఆమె చేతినుండి లాక్కొని పోవడానికి పలానా తేదీన వస్తానని చెప్పి వెళ్ళిపోయినాడు.[5]

అందుకు ఆ స్త్రీ తను యితరులకు సహాయం చేసే మనస్సుగల పేరున్న కుటుంబంనుండి వచ్చానని ఎలీషావద్దకు వచ్చింది (2 రాజులు 2:19–22). ఆమె వచ్చి అతని వద్ద తన హృదయాన్ని కుమ్మరించింది. గుండె చెరువై ఏడ్చింది; “అయ్యో! నేనేమి చేయ్యాలి” అని అంటూ ఆమె అడుగుతున్న ప్రశ్న బాహ్యంగా వినబడని హృదయ వేదన ప్రత్యక్షంగా స్పష్టమౌతుంది.

**సహాయము**

అనేకుల అభిప్రాయం ఏమిటంటే "ఎవరికైనా ఏదైనా సహాయం కావాలంటే వారు ఎలీషాను రెండుసార్లు అడిగే పనిలేదు."[6] అతనికై అతనే, "నావలన నీకేమి కావలెను?" (4:2ఎ). విధవరాండ్రకు కానీ, అనాధలకు కానీ దేవుని హృదయములో ఒక ప్రత్యేక స్థానమున్నది (ద్వితీయోపదేశకాండము 10:18; కీర్తన 146:9; యాకోబు 1:27 చూడు). అతడు తండ్రిలేని వారికి తండ్రిగాను విధవరాండ్రకు ఒక న్యాయాధిపతిగాను [వారి హక్కులను కాపాడేవాడు] (కీర్తన 68:5). ఈ దైవ జనుడు సహాయం చేయటానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నాడు.

ఎలీషా, తను ఏమిచేయాలో ఆ స్త్రీ తనకు చెప్పేవరకు ఆగలేదు, దానికి బదులు ఏమిచేయాలో అతనే ఆమెకు చెప్పాడు, "నీ యింటిలో ఏమియున్న - అది నాకు తెలియజెప్పుమనెను" (2బి వచనం). ఆమె ఎంతో దుఃఖంగా యిలా చెప్పింది, "నీ దాసురాలైన నా యింటిలో ఒక నూనె కుండ యొకటి యున్నది; అది తప్ప మరేమియు లేదనెను." కుండ అనే హెబ్రీ భాషలో ఎంతో *చిన్నది,* దానిలో ఏదో కొద్ది మాత్రమే నిల్వ చేసుకోవటానికి ఉపయోగపడేది అని అర్థము.[7] కొందరేమనుకుంటారంటే NIV తర్జుమా "కొద్ది నూనే" మాత్రమే చెప్పుతుంది అని అర్థము. కొందరు వ్యాఖ్యాన కర్తలు ఏమంటున్నారంటే, ఆమె ఆ నూనెను మరణం తరువాత భూస్థాపన కార్యక్రమానికి దాచిపెట్టుకున్నదేమో అని అంటారు,[8] మరికొందరైతే ఆ నూనె యింటిలో వాడుకోవడానికి ఆరోగ్యం కొరకు ఒక మందుగా వాడుకోవటానికి, గాయాలపై ప్రోక్షించుకోడానికి మాత్రమే ఉంచుకున్నదేమో అని అనుకుంటారు. ఏది ఏమైనా అది అప్పుల వాళ్ళు ఆమెకు విడిచిపెట్టిన ఆస్తి అని చెప్పవచ్చు.

ఎఫ్. డబ్లూ. క్రుమార్చె అనేవాడు ఆమె యొక్క ఫలించని కాపురమును యిలా వర్ణించాడు: "బీటులు బారిన గోడలు, ఖాళీ బీరువాలు, ఖాళీ బల్ల, దాని ఎదురుగా ఖాళీ బెంచీలు, ఖాళీ చెత్త బుట్టలు బోసికొడుతున్న గది."[9] ఆమెకు ఏదీ మిగలలేదు. ఏదియెలా ఉన్నా ఆమెకు కుండలో - కొద్ది నూనె మాత్రము వాడుకొనుటకు ఉన్నది - దేవుడు బహుశ అది ఆమె వాడుకోవాలని కోరి ఉంటాడు. యిక్కడ రెండు సామెతలు గుర్తొస్తున్నాయి: "ఎవరు వారికై వారు సహకరించుకోడానికి యిష్టపడతాడో వారికే దేవుడు సహాయం చేస్తాడు" మరియు "దేవుడే గనుక దాంట్లోవుంటే ఏ కొద్దిదైనా గొప్పదే."

ఎలీషా ఆమెతో యిట్లనెను, "నీవు బయటికి పోయి, నీ యిరుగు పొరుగు వారందరియొద్ద దొరుకగలిగిన వట్టి పాత్రలన్నిటిని ఎరవు పుచ్చుకొనుము" (3ఎ వచనం). "పాత్రలు" అనేదానికి హెబ్రీ పదము అనువాదాన్ని అందరూ సామాన్యంగా వాడుకునే పదమే. రకరకాల సైజుల్లోను, నాణ్యతలోను, ఆయా ముడిసరకులో చేయబడిన పాత్రలకు ఈ మాటవర్తిస్తుంది. ఏ పాత్ర అయినా సరే ఎక్కడైనా సరే అది పాత్ర అనబడిన విలువను సంతరించుకోవాలంటే అది పూర్తిగా *ఖాళీయై* యుండవలెను. ప్రవక్త ఆమెను ఈ హెచ్చరిక గద్దింపు స్వరంతో కూడ చేశాడు: "తక్కువ పాత్రలు మాత్రమే తేవద్దు, దొరుకగలిగినన్ని పాత్రలు తెమ్ము" (3బి వచనం). ఈ భాగాన్ని అతని మాటలను మర్చిపోకుండ గుర్తుంచుకొనండి; దీని ప్రాముఖ్యత త్వరలో విశదమవుతుంది.

ఎలాగైతేనేం, ఎలీషాగారి హెచ్చరికలు చాలా వింతగా ఉంటాయి సుమా! ఆ స్త్రీ అతనిని ఎదుర్కొని వాదించి యుండవచ్చు, "అక్కడేమో నా కుమారుల్ని నేను పోగొట్టుకుంటున్నానని

నేను బాధపడుతుంటే తమరేమో ఈ కుండలు పోగు చేయమంటారేంటి?" కాని ఆమె అలా వాదించలేదు. బహుశ ఆమె అతనితో యిలా అని ఉండోచ్చు, "మా యిరుగు పొరుగువాళ్ళు నా పరిస్థితులు నన్ను పిచ్చిదాన్ని చేశాయి అని అనుకుంటారు. వాళ్ళు గనుక ఓ పిచ్చిదాన ఈ పనికిమాలిన కుండలు తీసుకెళ్ళి ఏం చేసుకుంటావే అంటే ... వారితో నేనేం చెప్పాలి" ఆహా ఆమె అలా కూడ అతనితో అనలేదు. కొన్ని సార్లు దేవుని ఆజ్ఞలు మొదట్లో మనకు అంత అర్థవంతంగా అనిపించకపోవచ్చు. మనమేమైనా అనుకోవచ్చుగాని *అవి సత్యమైనవి.*

ఎలీషా తన సూచనలనివ్వడం మానలేదు: "నీవు నీ యింటిలోకి వచ్చి నీవును నీ కుమారులును లోపలనుండి తలుపు మూసి" (4ఎ వచనం). అతడు దీన్ని ఒక అంతరంగిక వ్యక్తిగత అద్భుతంగా ఉంచాలనుకున్నాడు. "ఆ పాత్రలన్నిటిలో నూనె పోసి, నిండినవి యొకతట్టున ఉంచుమని" ఆమెతో సెలవిచ్చెను (4బి వచనం).

**ఆనందోత్సాహం**

ఆ స్త్రీ అక్కడనుండి వెళ్ళి పోయింది (5ఎ వచనం) యిక కుండలు ఎరువు తీసుకోవడం మొదలుపెట్టింది. ఆహా! యిక యింటినిండ కుండలే; చిన్నవి, పెద్దవి, మధ్య రకం సైజువి, పాతవి మరియు క్రొత్తవి, ఎన్నెన్నో కుప్పలు తిప్పలుగ కుండలు. యిక ఎదురు తలుపు మూసింది (5బి వచనం). బహుశ ఆ దృశ్యం యిలా ఉండవచ్చని నేను ఊహించుకుంటున్నాను:

> ఆ స్త్రీ తన యింట్లో ఉన్న ఆ చిన్న కుండను బైటకి తీసింది. ఆ చుట్టు ఉన్న కుండల ముందు యిది బోసి పోయింది, ఆమె తన చేతిలో కుండ తన దగ్గరలో ఉన్న పాత్రలోనికి తన ఊపిరినంతా బిగబెట్టుకొని వంచడం చూస్తున్నాము, నూనె ఏకధాటిగా ప్రవహిస్తుంది చివరకు ప్రవాహములుగా మారింది. ఆమె కళ్ళు అప్పగించి చూడడం మొదలైయింది, రాను రాను ఆశ్చర్యముతో చేరడంత కళ్ళు చేసుకొని ఆ కుండ అంచులవరకు నిండేవరకు ప్రవహించింది. పట్టలేనంత ఆనందంతో తన కుమారుల వైపు చూచి "ఒక్కొక్క కుండ నా దగ్గరకు తీసికొని రండి" అంటూ అరచింది. యిలా ఒక్కొక్కటి నిండుతూ ఉంటే వారు పట్ట లేనంత ఆనందంతో కుండలను తేవడం అది నిండడం చూచి ఆశ్చర్యపోయారు. యిలా ఒకదాని తరువాత ఒకటి ఆ ... ఆగిపోని తరగని నిధి నిండిపోయాయి (5సి వచం). యింతవరకు విషాదంతో నిండిన ఆ గృహము ఆనందోత్సాహాలతో నిండిపోయింది, ఆ తల్లి నవ్వు ఆ కుర్రవాళ్ళ గిలిగింతల నవ్వులతో కలిసిపోయింది. ఆమె ముఖములోని విషాద ఛాయలు తొలగిపోయాయి. ఆమె హృదయములో గూఢుకట్టుకొని ఉన్న మోయరాని భారం, బాధ యిట్టే తొలగి పోయింది.

తరువాత, ఆ స్త్రీ తన కుమారుల్లో ఒకనిని పిలిచి యింకా మరొక కుండ ఉంటే తీసికొని రా అని పురమాయించింది, "ఒక కుండ కూడ లేదు" (6ఎ వచనం). అరువు తెచ్చిన కుండలన్ని నిండి పోయినాయి; అప్పుడు నూనె ధార ఆగింది (6బి వచనం): ఆ చిన్న కుండలోంచి ధార ఆగింది, ఖాళీ అయిపోయింది; ఆ అద్భుతం సుఖాంతమైనది, యిప్పుడు కాని ఆ ప్రవక్త యొక్క ఆజ్ఞలు, సూచనలు అనగా అతడు "తక్కువ కాదు ఎక్కువ కుండలు తీసుకునిరా" అన్న మాటలు అర్థం కాలేదు (3బి వచనం). ఆమె ఎన్ని కుండలు తెచ్చిందో అన్ని కుండలవరకూ ఈ నూనె సరిపోయింది.

ఆమె పరిగెత్తుకుంటూ వెళ్ళి ఎలీషాకు జరిగిన ఆ గొప్ప అద్భుతం గురించి విన్నవించుకున్నది (7ఎ వచనం). మరలా ఆమె కళ్ళనిండా కన్నీరు నిండాయి, ఆమె

మాట్లాడుతుంటే పెదాలు వణికాయి, కాని గతంలో జరగిన విధంగా కాదు, ఇప్పుడు ఆమె కన్నీరు ఆనంద భాష్పాలుగా మారింది. ఆమె స్వరం ఆశ్చర్యముతో ఆనందమయమైయింది. అక్కడ జరిగిన సంగతి ఆ ప్రవక్తకు తెలియచేసినప్పుడు గతంలో అడిగిన ప్రశ్న: "నేను యిప్పుడు ఏమి చేయాలి?" అన్న ప్రశ్నకి ఆస్కారము లేదు. అప్పటినుండి దేవుని యొక్క నడిపింపు లేకుండ ఒక్క అడుగు కూడ ముందుకు వేయతలచలేదు.

ఎలీషా ఆమెతో యిలా అన్నాడు, "నీవు పోయి ఆ నూనెను అమ్మి నీ అప్పు తీర్చి మిగిలినదానితో నీవును నీ పిల్లలును బ్రదుకుడని" ఆమెతో చెప్పెను (7బి వచనం). "అప్పులు చెల్లించు"? అంటూ ఆ హృదయం లేని కఠినుడు ఆమె పిల్లలను బానిసత్వానికి సంసిద్ధుడైన వాని నోరు మూతపడింది కదా? బైబలు కూడ అప్పులు కట్టడంలో యిలా బోధిస్తుంది (చూడు రోమీయులకు 13:8ఎ; NIV). హెంద్రీ బ్లంట్ అనే రచయిత యిలా వ్రాస్తున్నాడు, "నాకు అప్పులిచ్చే వాడు ఎంతో కఠినుడు అయినప్పటికి మీరు మాత్రం అన్యాయంగా ఉండవద్దు. నా ప్రవర్తన యితరులు చూస్తున్నారు. వారి యెదుట నా ప్రవర్తన సరిగా ఉండాలి, వారికి చెల్లించవలసినది అణాపైసలతోసహ చెల్లించాలి."[10] (రోమీయులకు 12:21.) డబ్లూ. టి. హెమిల్టన్ యిలా అంటున్నాడు, "ఒక మూర్ఖునితో నమ్మకంగా వ్యవహరించ కల్గినవాడు ఎవరితోనైనా చక్కగా వ్యవహరించగలడు."[11] బహుశ ఆ బాకీలంతా తీరిపోయిన తరువాత వారి జీవనానికి కొంత మిగిలి ఉన్నది, దాంతో ఆ పిల్లవాళ్ళు పెద్దవారై తమ కాళ్ళ మీద తాము నిలబడి వారి తల్లిని గూర్చి శ్రద్ధ తీసికోగల సమర్థులయ్యేవరకు సరిపోయి ఉండచ్చు.

ఇంతటితో ఈ బైబిల్ కథ ముగిస్తుంది. అయితే తదుపరి జరిగే విషయాలు ఊహించుకోవడం అంత కష్టతరమైన విషయం కాదు:

> నూనె అమ్మబడింది. తల్లి పిల్లలు ఆ అప్పులవారి కొరకు ఎదురుచూస్తున్నారు. అంతల్లో వాడు రానే వచ్చాడు. ఆమె ఒక సంచినింద నాణ్యములను "యిదిగో అయ్యా! మీ సొమ్ము" అంటూ అతని చేతిలో పెట్టేసింది, అతడు ఆశ్చర్యంగా నోరు తెరచి, "అది కాదు ... అది కాదు ... అదికాదు" అని అంటూ నత్తి నత్తిగా మాట్లాడడం, ఆమె యింకా మాట్లాడడం ప్రారంభించి, "మా దేవుడు మా గురించి శ్రద్ధ తీసుకున్నాడయ్యా! మీ చేతుల్లో పడకుండ నీలాంటి కఠినుల చేతిలోనుండి కాపాడినాడు, ఈ డబ్బు నీవు తీసివేసుకో నేను నా కుమారులను ఉంచేసుకుంటాను" ఆమె మొఖము మీద చిరునవ్వు తొక్కిసలాడింది, ఆ అప్పులవాడు తల ఊపుకుంటూ వెళ్ళి పోతుంటే చూస్తు నిలచింది.[12]

## నేడు నిరీక్షణలేని కుటుంబాలు

ఈ పాఠంనుండి మనం నేర్చుకునే కథ ద్వారా ఏ సత్యాలు నేర్చుకుంటున్నాం? యిది మన "హెచ్చరిక నిమిత్తం వ్రాయబడింది" (రోమీయులకు15:4).

### గుండెపగిలే పరిస్థితులు

ఈ కథ ప్రారంభంలోనే ఒక నిరీక్షణలేని కుటుంబాన్ని గూర్చి పరిచయం చేయబడుతుంది. అది దైవభక్తిగల కుటుంబము కానీ, విషాద పరిస్థితులు అలుముకున్నాయి. ఈ పాప భూయిష్ట లోకములో మంచి వారికి సహితం చెడ్డ విషయాలు సంభవిస్తూ ఉంటాయి. ఆ కుటుంబములో ఒకరికి మరణం ఆ తరువాత అప్పుల బాధ వారిని ఎంతో కృంగదీసాయి. కొన్ని కొన్ని కుటుంబాల్లో ఇలాంటివే, "రోగము," "ఎడబాటు," "విడాకులు" యిలాంటివి

సంభవిస్తూ వారి కుటుంబాలను విషాదంలోనికి నెట్టివేసాయి. బహుశా, మీలో కొందరు యిలాంటి పరిస్థితులలోనే చిక్కుకొని నిరీక్షణ లేని స్థితిలోనే ఉండియుండవచ్చు.

తన పరిస్థితులను బట్టి ఆ విధవరాలు ప్రభువును నిందించుటలేదు అన్న విషయాన్ని మనం యిక్కడ గమనించుట లేదు. దానికి బదులు ఆమె ఆయన సహాయాన్ని అర్థించింది. ఈ దినాల్లో కొందరు సమస్యలతో తల మున్కలైనప్పుడు వారు దేవునికి దూరమై వారి సహాయానికి సిద్ధంగా ఉన్న బైబిలును, సంఘాన్ని మరచిపోవుచున్నారు, మీ జీవితాల్లో ఎలాంటి కష్టాలు ఎదురైనా ప్రభువును మాత్రం శంకించవద్దు, ఆయన మిమ్మును ప్రేమిస్తున్నాడు, మీకు సహాయం చేయడానికి ఎంతో సంసిద్ధునిగా ఉన్నాడు (రోమీయులకు 5:8; హెబ్రీయులకు 13:6; 1 పేతురు 5:7).

**సహాయము**

మీ కుటుంబములో నిరీక్షణలేని పరిస్థితులలో మీరేమి చేస్తారు? మొదటిగా మనము మనకొక సమస్య ఉన్నదని తప్పక తగ్గింపుతో గుర్తించాలి, విధవరాలు కూడ చేసింది అదే. కొంతమందికి కుటుంబాల్లో సమస్యలు ఉన్నప్పటికి లేదని కప్పిపుచ్చుకుంటారు, ఎవరైతే వారివారి అక్కరల గురించి గ్రహించి సహాయం అడుగుతారో వారికి సహాయం లభిస్తుంది (ప్రకటన 3:20; కీర్తనలు 81:10బి).[13]

ఇప్పుడు మనం అడగవలసింది, ఈ సమస్య పోవటానికి మనం చేయగల్గింది అంతా చేసామా? ఎలీషా కూడ ఆ స్త్రీని “నీ యింటిలో ఏమున్నది?” అని ప్రశ్నించాడు (2 రాజులు 4:2). ఆమె తన యింటిలో ఏ వనరులు ఉన్నాయో చూచి వెదకవలసి ఉన్నది. ఆమెకి వాస్తవానికి ఏమి లేదు కానీ, ఏదో స్వల్పంగా కొంత ఉన్నది, ఆమె దగ్గర ఏమి ఉన్నదో అది ఆమె వెదకవలసి ఉన్నది (నిర్గమకాండము 4:2; మార్కు 6:38 చూడు); ఆమె భారాన్ని ఆమె మోయడానికి ఆమె ఏమైనా చేయవలసి ఉన్నది (మార్కు 14:8ఎ; గలతీయులకు 6:5 చూడు). ఒక సామెత యిలా ఉంది, “మన సహాయం వెత్తుక్కోవడానికి అసలైన స్థావరం మన హస్తాల అంచునే దాగి ఉంది” అని ఉంది. హమిల్టన్ అనే రచయిత యిలా వ్రాస్తున్నాడు,

> ఎవరైనా వారికున్న దాన్ని వారు వాడుకొనగల్గితే వారు ఎంత దూరమైన వెళ్ళవచ్చు. అప్పుడు దేవుడు జోక్యం కల్గించుకుంటాడు. *అప్పటివరకు* ఆయన ఏమి చేయడు, ఒకడు విశ్వాస మూలముగా తన మార్గములో నిరీక్షించి ముందుకు సాగగలడు, అంతే గాక అతనికి అందుబాటులో ఉన్న సహాయక సంపత్తిని వాడుకొంటూ చివరి వరకు నడువగలడు, అప్పుడు దేవుడు జోక్యం చేసుకుంటాడు![14]

నీకు చేయ కల్గిందంతా, నాకు నీవు వ్యక్తిగతంగా చేసుకున్న తరువాత వివేకవంతులైన నా క్రైస్తవ స్నేహితులవైపుకు మరలవలెను. ఆ స్త్రీ చేసినది కూడ ఎలీషావద్దకు వెళ్ళడమే (గలతీయులకు 6:2; సామెతలు 1:5; 11:14; 12:15; 19:20; 27:9). ఎవరైతే సమస్యలను సూక్ష్మంగా పరీక్షిస్తారో వారే దానికి కావలసిన పరిష్కారాన్ని తెలుసుకోగలరు.

అన్నిటికంటే, ముఖ్యంగా నాకు ప్రభువునందు పూర్తి నమ్మకాన్ని ఉంచాలి, “కొన్ని మాత్రమే తీసికొని రావద్దు” (2 రాజులు 4:3; KJV) అన్న అంశము మీద అనేక ప్రసంగాలు చేయబడినవి, యిక్కడ ఆ స్త్రీ తను అరువు తెచ్చుకొన్న కుండల సంఖ్యను బట్టి ఆమె ఆశీర్వాదాలను ఆమె లెక్కచూసుకుంది. (ఒకవేళ ఆమె యిష్టపడి ఉంటే మరిన్ని కుండలను

తెచ్చుకొనగలిగేది కదా?) బైబిలు మన దేవుడు ఎంత ధాతృత్వంగల దేవుడని సెలవిస్తుంది (మత్తయి 6:33; 7:7, 8; ఎఫెసీయులకు 3:20). మనం ఎంతైతే యిష్టపూర్వకంగా మన నమ్మకాన్ని ఆయన వైపు మళ్ళిస్తామో ఆయన ధాతృత్వము విస్తరించుచున్నది, ఎప్పుడైతే నీ సమస్యలను ఆయన చేతిలో పెడతావో *అప్పుడు* నీవు గ్రహించకల్గింది "సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీయులకు 4:7).

**సంతోషము**

నీ కుటుంబములో నిరీక్షణలేని పరిస్థితులు ఎప్పుడైనా ఎదురైనాయా? నీవు చేయకల్గిందంతా, ప్రభువు మీద పూర్తి నమ్మకం ఉంచడమే, అప్పుడు ఆయన సహాయం చేయకలడు, ఆయన ఎలా సహాయం చేయగలడో అన్నదాన్ని నేను వివరించలేను. బహుశ ఆయన నీ సమస్యలను తీసివేయవచ్చు; లేదా ఆ సమస్యలను సహించడానికి నీకు ఓపికను నీకు ప్రసాదించవచ్చు, ఇంత వరకు అంతా వాస్తవం. అయినను నీవు సహాయం చేయ కలిగేటంత వరకు చేయనివ్వ కల్గితే చేయనీయగలడు. నేను బహుశ కొన్ని డజనులు, లేదా కొన్ని వందల క్రైస్తవ కుటుంబాల్లో విషాధ పరిస్థితులలో ఉన్న వారి సైతం ఈనాడు గొప్ప సంతోషంతో నింపబడి ఉన్నారు.

కొందరిలా ఆక్షేపించవచ్చు, "ఆ విధవరాలుకు సహాయం చేయడానికి కోసం దేవుడా అద్భుతం చేయవలసివచ్చింది. ప్రస్తుతం మనమైతే అద్భుతాలు చేసే యుగంలో లేముకదండీ అలాంటప్పుడు నాకెలా ఆయన సహాయం చేయగలడు?" దేవుడు కేవలం అద్భుతాలు ద్వారానే పనిచేస్తాడు అన్న అపోహ కలిగిన వ్యక్తి ఎంత కుంచిత బుద్ధిగలవాడో అర్థమవుతుంది! దేవుడు ఈ సృష్టిని చేశాడు కాబట్టి సృష్టి క్రమంలో నియమనిబంధనలను ఆయన వాడుతూ అంతటిని కొనసాగిస్తుంటాడు. దాన్ని మనం దైవ కృతమైన వివేకం అంటాము. రోమీయులకు 8:28 యిది ప్రతివారికి ఒక యిష్టమైన వాక్య భాగం, "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము."

మ్యాత్యూ హెంద్రిగారు యిలా వ్రాస్తున్నాడు, "ఈ రోజుల్లో మనం అద్భుతాలు జరగాలని ఎదురు చూడకపోయినా, కృప, కరుణల కొరకు ఎదురు చూడవచ్చు."[15] వ్యేరన్ వ్యస్బర్ అను వ్యాఖ్యాన కర్త యిలా అంటున్నాడు, "దేవుడు మన అప్పులను తీర్చటానికి అద్భుతాలు చేయనవసరం లేదు. ఆయన, మనం గనుక తనయందు పూర్తిగా నమ్మకం విధేయతతో ఉంచితే మన అవసరాలను తీరుస్తూ ఉంటాడు. ఆయనకు మనం సమస్తం అప్పగిస్తే మనల్ని ఎంత దూరం నడిపించడానికైనా సిద్ధంగా ఉంటాడు."[16] క్రుమాచర్ అనే ప్రముఖుడు యిలా అడుగుతున్నాడు, "దేవుడు మనకి సహాయం చేయడం అంత ఆశ్చర్యకరంగా కనిపించడంలేదు కదూ? ఎందుకంటే, ఆయనేదో సామాన్యంగానే మనకి సహకరిస్తునట్టు అనిపిస్తుందికదా?"[17] అప్పుడు మనము "కాదు" అని పెద్దగా జవాబు చెప్తుతాము కదూ! "యెహోవా దయాళుడు నీతిమంతుడు మన దేవుడు వాత్సల్యతగలవాడు" (కీర్తనలు 116:5)!

**ముగింపు**

దేవుడు పూర్వకాలం ఒక కుటుంబానికి సహాయం చేసాడు. ఈ రోజున నీవు కూడ

ఆయనను చేయనిస్తే నీకు కూడ సహాయం చేస్తాడు, ఆయన నీకు సహాయం చేయాలని అంటే ఆయనతో నీకు సంబంధబాంధవ్యాలు ఎలా ఉన్నాయో నీవు నిర్ధారించుకోవాలి, మీకు అందిస్తున్న ఈ పాఠ్యభాగాలు నీవు క్రైస్తవుడవు ఎలా అవ్వాలో అని చెప్పడానికి కాదు, కానీ దానికి అనుబంధమైన కొన్ని వాస్తవాలను ఆసక్తికరంగా నీ ముందు ఉంచడానికి:

- ఆ స్త్రీ భాకీలు చెల్లించలేనని ఒట్టు పెట్టుకుంది, మనం కూడ పాపం అనే తప్పును మన జీవితంలో ఏనాటికి చెల్లించలేము అన్నంత దీనావస్థలో ఉన్నాము (యెషయా 64:6; రోమీయులకు 6:23; చూడు).
- ఆ స్త్రీ కుమారులు బానిసత్వంలోనే యిద్వబడతారని భయపెట్టబడినారు, మనం కూడా పాపానికి బానిసలమైయ్యాము (తీతు 3:3; 2 పేతురు 2:19; రోమీయులకు 6:6 చూడు).
- ఆ స్త్రీకి దేవుడు చేసినటువంటి మేళ్ళు ఈ రోజున మనకికూడ చేసాడు. అయితే మనము, మనము చేసేది చేయాలి, ఆయన మనలను తనయందు పూర్తి నమ్మిక ఉంచమని కోరినాడు; మొదటిగా నీటి బాప్తిస్మము తీసికొనుమని తదుపరి ఆయన కొరకు జీవించమని కోరుచున్నాడు (మార్కు 16:16; రోమీయులకు 6:3–6; గలతీయులకు 3:26, 27 చూడు).
- మనము కనుక ఆయన ఆధికారానికి లొంగియుంటే ఆయన మనలను పూర్తిగా నింపకలడు, అదే మాదిరిగా ఆ రోజున ఆయన ఇశ్రాయేలులోని ఆ బీధ విధవరాలి ఖాళీ కుండలన్ని పూర్తిగా నింపాడు కదా! ఆయన మన పాపాలు క్షమిస్తాడు (అపొస్తలుల కార్యములు 2:38), మనకు నిత్యజీవాన్ని, నిరీక్షణను ప్రసాదిస్తాడు (తీతు 1:2). రోజు రోజుకు మనల్ని బలపరుస్తాడు (ఎఫెసీయులకు 6:10).

ఆయనను ఎల్లప్పుడు స్తుతించుదాం, ఎందుచేతనంటే ఆయన మన “పాత్రలను” పొంగి పొరలునట్టు నింపుచున్నాడు (కీర్తనలు 23:5). ఆయన ప్రేమతో నింపుచున్నాడు (1 తిమోతి 1:14)!

---

సూచనలు

[1]Donald J. Wiseman, *1 and 2 Kings: An Introduction and Commentary,* Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1993), 202. Josephus indicated that this was the widow of Obadiah (*Antiquities* 9.4.2). [2]Wiseman, 202. [3]అంతమంది ప్రవక్తల శిష్యులున్నారు గదా వారంతా వచ్చి ఆమెను విడిపించకూడదా అన్న ప్రశ్న తలెత్తుతుంది. 2 రాజులు 4:38–44 ఏమని చెబుతుందంటే వారంతా ట్రెయినింగ్‌లో ఉన్న విద్యార్థులు కాబట్టి అంత ఆర్థిక స్తోమతవున్నవారు కాదు. [4]Adam Clarke, *The Holy Bible with a Commentary and Critical Notes,* vol. 2, *Joshua-Esther* (New York: Abingdon-Cokesbury Press, n.d.), 490. [5]ఆ స్త్రీ ఏమన్నదంటే, “ఆ అప్పులవాడు నా యిద్దరు పిల్లలను తీసుకెళ్ళడానికి *వచ్చాడు*” (1బి వచనం; నొక్కి చెప్పింది నాది). అయినప్పటికి ఆమె పిల్లలు ఆమె వద్దనేయున్నారు (4–6 వచనాలు). బహుశ, ఏం జరిగివుంటుందంటే ఆఖరి సారి అప్పులవాడు ఆమె గృహాన్ని దర్శించి ఇల్లు సోదా చేసి ఖాళీచేసి అన్ని తీసుకొని పోయినప్పుడు, నేను మరలా వచ్చి నీ పిల్లలను కూడ తీసుకొని పోతాను అనివుంటాడు. [6]Richard Newton, *Bible Models* (London: Hodder and Stoughton,

1887), 193. [7]C. F. Keil and F. Delitzsch, "1 and 2 Kings," *Commentary on the Old Testament,* vol. 3, *1 and 2 Kings, 1 and 2 Chronicles, Ezra, Nehemiah, Esther* (Peabody, Mass.: Hendriksen Publishers, 1989), 309; G. Rawlinson, "2 Kings," *The Pulpit Commentary,* vol. 5, *1 & 2 Kings,* ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 64. [8]Clarke, 491. [9]F. W. Krummacher, *Elisha, a Prophet for Our Times* (Grand Rapids, Mich.: Kregel Publications, 1993), 48. [10]Henry Blunt, *Lectures on the History of Elisha* (Philadelphia: Herman Hooker, 1839), 52.

[11]W. T. Hamilton, "Borrow Not a Few," *The Preacher's Periodical* (April 1983): 14. [12]Adapted from Elaine J. Fletcher, *Elisha, the Miracle Prophet* (Washington, DC: Review and Herald Publishing Association, 1960), 34. [13]Hamilton, 13. [14]Ibid., 14. [15]Matthew Henry, *Commentary on the Whole Bible*, ed. Leslie F. Church (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 404. [16]Warren W. Wiersbe, *Be Distinct* (Colorado Springs, Colo.: Victor, 2002), 29. [17]Krummacher, 52.